# నాగారం సర్కిల్ వార్డుల విభజన పై బీజేపీ అద్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారంసర్కిల్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ , ఆద్వర్యంలో నాగారం మున్సిపాలిటీ నూతన కార్యవర్గం సమావేశం మరియు నాగారం మున్సిపాలిటీని ఒకటే వార్డు గా డిక్లేర్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మన బీజేపీ పార్టీ ఏవిధంగా ముందుకు వెళ్ళాలి అని నాయకుల కార్యకర్తల సూచనలు సలహాలు తీసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. చంద్ర రెడ్డి మాట్లాడుతూ.. నాగారం సర్కిల్ లో 70,000 పైగా ఓటర్లు, సుమారుగా లక్షవరకు జనాభా ఉన్న నాగారం ఒక్క వర్డ్ గా డిక్లరేషన్ చేయడం తీవ్రంగా వెతిరేకించారు. ఓల్డ్ సిటీ లో ఎం ఐ ఎం ప్రాంతాల్లో 20,000 లకు ఒక వర్డ్ వినజించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబిస్తుంది అని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి దుయ్యబట్టారు. లో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కె,చంద్రారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు శ్యాం సుందర్



శర్మ , జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దవరం లక్ష్మీ వేణుగోపాల్ ,మాజీ జెడ్ పీ టి సి సీనియర్ నాయకులు మునిగంటి సురేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం ,మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ , మాజీ మున్సిపల్ అధ్యక్షులు బుద్దవరం వేణుగోపాల్ , సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్ రామారం బాలేష్ ,సూర్యశేఖర్ రెడ్డి , మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి ,పోతం శెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వల్లాల శ్రీనివాస్, కర్రా వెంకటేశ్వర్,ఎలసాని నాగరాజ్ యాదవ్, రామారం యాదగిరి గౌడ్, కార్యదర్శిలు బొల్లం సురేందర్ రెడ్డి ,మర్రెడ్డి మీనాక్షి ,సతీష్ రెడ్డి ,ఆర్ .రవీందర్ రెడ్డి పెద్ది రెడ్డి ప్రసాద్ ,శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,విజయలక్ష్మీ, నాయకులు పాల్గొన్నారు.

# అమర్ రహే సాయి ఈశ్వర్ చారి అమర్ రహే

**- కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వెతిరేకించినా బీజేపీ నాయకులు,,కమలాకర్,, రంగుల శంకర్.**



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నాగర్ బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ కామారెడ్డి డిక్లరేషన్లు 42% బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని చెప్పి గెలిచాక ఇప్పుడు 42% రిజర్వేషన్ ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశాడు అని దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డి ఇవ్వడని తెలుసుకొని, బీసీలకు విద్య, ఉద్యోగా రాజకీయ పరంగా జరుగుతున్న మోసాని తట్టుకోలేక సాయి ఈశ్వర్ చారి ఆత్మ బలిదానం వలనైనా బీసీలకు న్యాయం జరుగుతుందని బాధతో బీసీల కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారిబీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారికి జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అశ్రునివాళ్ళు అర్పించడానికి అన్నికుల సంఘాల నాయకులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలఅందరూ పాల్గొనిఅశ్రు నివాళులర్పించరు.

# నాగారం సర్కిల్ లో 18వ మహా పడి పూజ కార్యక్రమం పాల్గొన్నా వజ్రేష్ యాదవ్





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నియోజకవర్గం,నాగారం మున్సిపాలిటీ రాంపల్లి మహంకాళి గుడి సమీపంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ నిర్వహించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీరించారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, పంభాల రమేష్,కుమార్, మహాకలి ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య,పొట్ట శ్రీశైలం, ఓం సాయి గౌడ్,తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# 16వ వర్డ్ ను చక్రిపురం డిక్లరేషన్.

**- హర్షం వ్యక్తం చేసినా కాలనీ వాసులు,అద్యక్షులు పాండు**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చక్రిపురం కాలనీవాసులు వర్డ్ ల విభజనలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసినా మన చక్రిపురంను 16 వ వార్డుగా ప్రకటించడం పై చక్రిపురం ప్రజలందరూ ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కి కార్పొరేటర్ కి మరియు మున్సిపల్ కమిషనర్ కి చక్రిపురం కాలనీ, మారుతి కాలనీ , టీచర్స్ కాలనీ, సోనియాగాంధీ నగర్, మీనాక్షి నగర్, లక్ష్మీ నరసింహ కాలనీ, ప్రజలందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపారు.

# అభివృద్ధి కోసం కత్తెర కు ఓటు వేసి గెలిపించాలి





**సర్పంచ్ అభ్యర్థి- నర్సుగారి కృష్ణ** మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :గ్రామాభివృద్ధికి పాటుపడేలా కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని మనోహరాబాద్ మండలం జీడీపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నర్సుగారి కృష్ణ ముదిరాజ్ అన్నారు. జీడిపల్లి గ్రామంలో గురువారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని యువతకు విద్య, ఉద్యోగ కల్పనకు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని, గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ళు వచ్చే లా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథాలలో మహిళలు యువత, రైతులకు లబ్ది పొందాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ముఖ్యంగా గ్రామ యువతకు ఉద్యోగలపై ప్రత్యేక దృష్టి పెడతానని మరియు పరిశ్రమల లో పనిచేసే కార్మికులకు మేలు చేస్తానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# గ్రామానికి సేవ అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా : నూకల సాయిరాం యాదవ్

**- పదవి కాదు సేవ చేస్తా: కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**






**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** కొండాపూర్ గ్రామకొండాపూర్ గ్రామం అభివృద్ధి అభివృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మనోహరబాద్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నూకల సాయిరాం యాదవ్ కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల మద్దతుతో సర్పంచ్ ఎన్నికలలో తను చేస్తున్నట్లు తెలిపారు, తనపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ఎన్నుకున్న ప్రజలు మీ ఆశీర్వాదంతో సర్పంచ్ గెలుపు కోసం కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, గ్రామ పరిధిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు కావడంతో స్థానిక యువతకు ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేసి కృషి చేస్తాననితెలిపారు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు నాయకుడిలా కాదు సేవకుడిలా పని చేస్తానాని అన్నారు, అందుకు గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు.

# గ్రామభివృద్ధి కి సేవకుడిలా పని చేస్తా

**- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**- సర్పంచ్ అభ్యర్థి-మంగమ్మ ప్రభాకర్ రెడ్డి**





**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మనోహరాబాద్ మండలం చెట్ల గౌరారం గ్రామ సర్పంచ్ గా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్తి ఉప్పలపు మంగమ్మ ప్రభాకర్ రెడ్డి ఓటర్లను అభ్యర్తించారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు నాయకుడిలా కాదు గ్రామ ప్రజలకు సేవ చేయడం కోసం ఒక సారి అవకాశం ఇస్తే అందుబాటులో ఉంటు అభివృద్ధి చేస్తానని, గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే నెలకొన్న సమస్యలను తప్పకుండా తీరుస్తానని అన్నారు,మీ అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానని అన్నారు, ప్రజా ప్రభుత్వంలో హర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని హామీలను తప్పకుండా సంపూర్ణంగా ప్రజలకు అందిస్తామని అన్నారు,ఉంగరం గుర్తుకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటి%శీ%టి ప్రచారంలో ఓటర్లను ఓటు అభ్యర్థించారు. గెలిపిస్తే గ్రామస్తులకు సేవకుడిలా పనిచేస్తానని అన్నారు.

